# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 20-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-20 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-05-21 | 2022-05-22 | 2022-05-23 | 2022-05-24 | 2022-05-25 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 6.0 | 5.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.5 | 32.6 | 33.3 | 34.6 | 35.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.2 | 23.4 | 23.5 | 24.2 | 24.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 67 | 66 | 74 | 76 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 65 | 66 | 67 | 78 | 77 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 6.0 | 6.0 | 5.0 | 7.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 290 | 260 | 250 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 7 | 7 | 7 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

గత వారం కురిసిన వర్షాలకు తేమ వున్న చోట్ల రైతులు లోతు దుక్కులు చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు వేసుకునే రైతులు సరైన రకాలను ఎన్నుకొని కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి. నారు మడి నుంచి నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యురాన్ 3జి. గుళికలు 5 సెంట్ల నారు మడికి 850 గ్రా. చొ.న. కలిపి విత్తన శుద్ధిచేసి విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భిఊమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| రైన్ వాటర్ హార్వెస్టింగ్ | • ప్రస్తుతం అక్కడక్కడ వేసవి వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేయాలి. దీని వలన నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది అంతేకాక పురుగుల గుడ్లు, ప్యూపాలు మరియు ఇతర శిలీంధ్ర బీజాలు ఎండకు బయటపడి నశించిపోతాయి. |